### 1నుండి 17 వరకు తెలంగాణ సాయుధ

# పోరాట వారోత్సవాలు



**మిర్యాలగూడ -నవభూమి:** మిర్యాలగూడ సిపిఐ కార్యాలయంలో మిర్యాలగూడ నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం ధీరావత్ లింగనాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కొనసాగితే బిజెపి హిందూ ముస్లింల మధ్య జరిగిన పోరాటంలాగా తెరపైకి తీసుకురావడం చాలా విచారకరమన్నారు తెలంగాణలో నైజాముకు వ్యతిరేకంగా సాగిన సాయుధ పోరాటాన్ని అగ్నికణంగా మారిందన్నారు. దొడ్డి కొమరయ్య చాకలి ఐలమ్మ అమరత్వంతో రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మగ్దుం మొయినుద్దీన్ పిలుపుతో ప్రజలు మొత్తం నైజాముకు వ్యతిరేకంగా సాగిన సాయుధ పోరాటంలో ప్రజలు భాగస్వాములై ప్రజా పోరాటాలు నిర్వహించినారన్నారు. సిపిఐకి భూస్వాముల భూములను లక్షల ఎకరాలు పంచిన ఘన చరిత్ర ఉన్నదన్నారు. నాడు నైజాం తొత్తులుగా ఉన్నవారు నేడు బిజెపి ముసుగులో మతం రంగు పులిమితే తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర క్షమించదన్నారు. 11 నుండి 17వరకు నల్లగొండ జిల్లాలో అన్ని నియోజకవర్గాలలో తెలంగాణ వారోత్సవాలు జరుగుతాయని వారన్నారు ఈ నెల 11న చిట్యాల మండలం, గుండ్రంపల్లిలో సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గం లో మిర్యాలగూడ మండలం యాద్గారుపల్లి గ్రామంలో దేవరకొండ రాములు స్తూపం దగ్గర ఈ నెల 13న జరిగే సభకు సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం హాజరవుతారన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాల వారోత్సవాలకు మిర్యాలగూడ నియోజకవర్గంలో ఉన్న సిపిఐ సభ్యులు సానుభూతిపరులు అందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి అంజనపల్లి రామలింగం, దళిత హక్కుల పోరాట సమితి నాయకులు వల్లంపట్ల వెంకన్న, మహిళా సమాఖ్య నాయకురాలు దాసర్ల దుర్గమ్మ, ఎస్కే షమీం, లింగంపల్లి సైదమ్మ, మామిడి మార్తమ్మ, రైతు సంఘం నాయకులు గువ్వల వెంకటయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చింతమల రాములు ఏఐటీయూసీ నాయకులు ఎస్ కే రహీం, డి.నెహ్రూ పాల్గొన్నారు

### మురికి కాలువ సమస్యపై ఆరా తీసిన

# మండల అధికారులు








# నవభూమి

# నల్లగొండ

అనుబంధం

11 సెప్టెంబర్,2024 బుధవారం పేజీలు:5

www.epaper.navabhoomi.in


### ప్రభుత్వ పాఠశాలకు తెలుగు హిందీ సోషల్

# టీచర్లను నియమించాలి

- సబ్‌కలెక్టర్ నారాయణ్ అమిత్‌మలెం పాటీకి ఎస్ఎఫ్ఐ వినతి




**మిర్యాలగూడ సెప్టెంబర్ 10:-**ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గౌట్ ప్రభుత్వ పాఠశాలకు తెలుగు హిందీ సోషల్ టీచర్ ను నియమించాలని సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాలెంపాటీకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదా నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సర్కారు బడులు ప్రారంభమై నాలుగు నెలలు గడుస్తొ ఉన్న మిర్యాలగూడ పట్టణంలో సబ్ కలెక్టర్ కార్యాలయానికి ఆమడ దూరంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో తెలుగు, హిందీ, సోషల్ టీచర్లను నియమించకపోవడం ప్రభుత్వ విద్యను రాష్ట్ర ప్రభుత్వం నిర్వీర్యం చేయడానికి నిదర్శనమన్నారు. పాఠశాలలో ఎస్టీ, ఎస్సీ, బిసి, మైనార్టీ వర్గాలకు చెందిన పేద విద్యార్థులు 600 మంది చదువుకుంటున్నారు. ఈ విషయాన్ని విద్యాధికారులు పట్టించుకోకుండా వాళ్ల పట్ల సవతి తల్లి ప్రేమ చూపించడం బాధాకరమన్నారు. ఉపాధ్యాయులు లేకపోవడం వలన విద్యార్థులకు పాఠాలు అందలేకపోతున్నాయన్నారు తక్షణమే కలెక్టర్ పేద విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించి ఉపాధ్యాయులను నియమించాలని కోరారు కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులు జగన్ నాయక్, దామచర్ల మండల కార్యదర్శి వీరన్న, టౌన్ కార్యదర్శి నుమాన్ ఎస్ఎఫ్ఐ నాయకులు సమీర్, సూర్య, అఖిల్, రఫీ, వెంకటేశ్వర్లు, బన్నీ, అనిల్ పాల్గొన్నారు



### ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ యువజన సమైక్య ఆధ్వర్యంలో మహా అన్నదానం

# పిహెచ్సిలలో కాన్పులు జరపాలి

## అలగడప పిహెచ్సినీ ఆకస్మిక తనిఖీ చేసిన డీఎం అండ్ హెచ్ఓ శ్రీనివాస్







**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 10:-** మిర్యాలగూడ మండలం ఆలగడప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నల్లగొండ జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రోగులతో మాట్లాడి వాళ్ళకి అందుతున్న వైద్య సదుపాయాల గురించి ఆరా తీసి సంతృప్తి వ్యక్తం చేశారు. పీహెచ్సి లో పన్నెండు మందికి ఫీవర్ పరీక్షలు నిర్వహించగా అందరికీ డెంగ్యూ మలేరియా నెగెటివ్ వచ్చిందని డాక్టర్ మోయిద్ డిఎం అండ్ హెచ్ఓకు తెలియజేసారు. వైద్యాధికారి డాక్టర్ షేక్ మోయిద్, వైద్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చాలా వరకు వైరల్ ఫీవర్( కీళ్ల నొప్పులు) కేసులు ఉన్నాయని అన్ని ఫీవర్ కేసులు డెంగ్యూ కాదని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు.ఈ నెలలో ప్రసవాలు అయ్యే గర్భిణీలకు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ కాన్పులు జరిగే విధంగా చూడాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎం డాక్టర్ ఎస్.గీతావాణి, సిహెచ్ఓ మోతిలాల్, హెచ్ఈఓ ప్రభాకర్, సూపర్వైజర్లు, ఎంఎల్హెచ్ పిలు, మేల్ హెల్త్ అసిస్టెంట్స్, ఎఎన్ఎంలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు

# ఐలమ్మకు నివాళులర్పించిన బిజెపి నాయకులు

**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 10:-** నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నివాళు లర్పించారు. కార్యక్రమం లో సాదినేని శ్రీనివాసరావు రేపాల పురుషోత్తం రెడ్డి కొండేటి సరిత చిలుకూరి శ్యామ్ శ్రీనివాస్ రెడ్డి శివ వీటి శంకర్ భరత్ శ్రీకాంత్ రెడ్డి కొండేటి శేఖర్ గజ్జల వెంకటేష్ పాల్గొన్నారు.



# మురికి కాలువ సమస్యపై విచారణ జరిపిన మండల అధికారులు



**పెన్‌పహాడ్,సెప్టెంబర్10(నవభూమి)** పెన్ పహాడ్ మండలం నాగులపాటి అన్నారం గ్రామపంచాయతీ లో 9వ వార్డులో ఉన్న మురికి కాల్వ నీరు సాఫీగా క్రిందికి మూసిల్లోకి వెళ్లే వాగులోకి వెళ్లకుండా కొంతమంది వ్యక్తులు తమ పొలాలలోకి మురికి కాలువ నీరు వస్తుందనే సాకుతో మురికి కాలువకు అడ్డంగా కట్ట వేయడంతో ఆ నీరు వార్డులో గల ఇళ్లలోకి వెళ్లాయి . నీరంతా వీధిలో నిలిచి ఉండడంతో ప్రజలు వాహనాలు రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. డ్రైనేజీ నీళ్లు ఆగిపోవడంతో నిల్వ ఉన్న నీటిలో ఇళ్లలోకి వెళ్లిన నీటి యందు విపరీతంగా దోమలు. క్రిమి కీటకాలు తో దుర్వాసన రావడంతో అవార్డులోని ప్రతి కుటుంబ సభ్యులు జ్వరాలతో మంచానపడ్డారు . ఈ తతంగం గత ఆరు నెలలుగా కొనసాగుతుంది.యని గ్రామస్తులు ఫిర్యాదు మేరకు మంగళవారం సంఘటన స్థలానికి ఎంపీడీవో వెంకటేశ్వరరావు తాసిల్దార్ ధరావతులాల్. ఎంపీ ఓ సంజీవ. లు వచ్చి పరిశీలించారు. మురికి నీటిని ఆపిన వారితో వారు మాట్లాడుతూ.. గ్రామస్తులు చెప్పిన ప్రకారం గత 50 సంవత్సరాలుగా ఇదే కాలువ నుంచి మురికి నీరు వాగులోకి వెళుతుందని చెప్పినందున.. గతంలో ఉన్నట్లుగానే ఇట్టి మురికి నీటిని యధావిధిగా వాగులోకి వెళ్లే విధంగా చూడాలన్నారు.. ఎవరు అడ్డు పడడానికి వీలు లేదన్నారు. అడ్డుపడే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఇట్టి మురికి కాల్వ వివాదం ఏమైనా ఉన్నట్లయితే గ్రామపంచాయతీ ఎన్నికలు అయిన తర్వాత గ్రామస్తులందరూ కూర్చొని సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలని వారు కోరారు. అధికారులు చెప్పినట్లు వింటామని మురికి కాలువ నీరు అడ్డుకున్న వారు ఒప్పుకోవడంతో అధికారులు వెనుతిరిగి వెళ్లారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సతీష్ కుమార్ . గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మ కంటి కృష్ణయ్య. గ్రామ పంచాయతీ సిబ్బంది. ఫీల్డ్ అసిస్టెంట్ పిట్టల వెంకన్న.వివిధ పార్టీల నాయకులు. మేకపోతుల మట్టయ్య. బొలిశెట్టి పిచ్చయ్య. బిక్షమయ్య లింగయ్య.బాదే శ్రీనివాస్. దేవులపల్లి లక్ష్మీనారాయణ. నకరికంటి లచ్చయ్య..పిట్టల ముత్తయ్య. సోమయ్య చిట్యాల సతీష్. సైదులు చెరువుపల్లి సాయి.పలువురు పాల్గొన్నారు..

# దొంగలనుకొని యువకులను చితకబాదిన గ్రామస్తులు



**భూదాన్‌పోచంపల్లి నవభూమి ప్రతినిధి. సెప్టెంబర్ 10** భూధాన్ పోచంపల్లి మండలంలోని దోతి గూడెం గ్రామంలో తెలిసిన వ్యక్తిని పలకరించి వెళ్దాం అనుకుంటే గ్ దొంగలనుకొని గ్రామస్తులు యువకులను చితకబాదిన సంఘటన చోటుచేసుకుంది.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామానికి చెందిన గరిక లింగస్వామి, పగడాల ప్రకాష్, పాప గళ్ళ లక్ష్మీనారాయణ అనే ముగ్గురు యువకులు తెల్లవారుజామున మూడున్నర గంటలకు బీబీనగర్ పని నిమిత్తం వెళుతుండగా మధ్యలోనీ ధోతిగ్రామంలో గల కొలుపు చెప్పే యట లింగస్వామి అనే తెలిసిన వ్యక్తిని పలకరించి వెళదామనుకొని దోతి గూడెం గ్రామంలో వెళ్లారు. ఈ నేపథ్యంలో కారు దిగి ఇంటి సందులోకి వెళుతుండగా గ్రామానికి చెందిన యాట నరేష్ అనే వ్యక్తి తెల్లవారి జామున ఎవరో వ్యక్తులు వచ్చారని దొంగలు అనుకుని వారిని పట్టుకుని బిగ్గరగా అరవసాగాడు. చుట్టుపక్కన గణేష్ మండపాలలో పడుకున్న యువకులు హుటాహుటిన లేచి వచ్చి ముగ్గురు యువకులను పట్టుకొని చితక బాదడం ప్రారంభించారు. కానీ యువకులు మేము దొంగలం కాదని లింగస్వామి ఇంటికి వచ్చామని చెప్పినా వినకపోయేసరికి వెంటనే 100 నంబర్ కి డయల్ చేయడంతో సంఘటన స్థలానికి పోలీస్ పెట్రోలింగ్ వాహనం వెంటనే చేరుకుంది. గ్రామస్తుల చేతి నుండి యువకులను విడిపించి విచారించగా.గతంలో యాటలింగస్వామి దగ్గరికి కొలుపు చెప్పించుకున్నామని.మళ్లీ ఒకసారి పలకరించి పని నిమిత్తం బీబీనగర్ వెళ్దాం అనుకున్నామని వారు చెప్పసాగారు . గాయాలు తగిలిన యువకులను,పోలీసులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు ఇరు వర్గాల నుండి ఫిర్యాదు అందకపోవడంతో ఇంకా కేసు నమోదు చేసుకోలేదని ఎస్సై భాస్కర్ రెడ్డి తెలిపారు.



# ఐలమ్మ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి

**మిర్యాలగూడ, -నవభూమి:** చాకలి ఐలమ్మ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ జిల్లా కమిటీ సభ్యులు మల్లు గౌతంరెడ్డి కోరారు. మంగళవారం చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల హక్కుల సాధన కోసం చాకలి ఐలమ్మ విరోచిత పోరాటం చేశారని చెప్పారు పేద బడుగు బలహీన వర్గాల కోసం ఆమె నడిపిన ఉద్యమాలు నేటికీ గుర్తున్నాయన్నారు. ఆమె ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు అవుతా సైదులు నాయకులు పాల్గొన్నారు.



## గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో వృద్ధురాలి మృతి



**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 10:–** మిర్యాలగూడ మండలం నార్కట్ పల్లి – అద్దంకి రహదారిపై సోమవారం అర్ధరాత్రి సుమారు 12 గంటలకు పల్లా సైదమ్మ (55) ను గుర్తు తెలియని వాహనం డీ కొట్టడంతో చికిత్స పొందుతూ మరణించింది. కిస్టాపురం గ్రామంలో జరిగిన గణేశ్ విగ్రహ ఊరేగింపు చూచి, అనంతరం నడుచుకుంటూ తన ఇంటికి అద్దంకి–నార్కెట్ పల్లి రహదారి ఎడమ ప్రక్క నుండి వెళ్ళుతుండగా, దామరచర్ల వైపు నుండి మిర్యాలగూడ వైపుకు వస్తున్న ఏదో గుర్తు తెలియని వాహనం డ్రైవర్ అతి వేగంగా, అజాగ్రత్తగా నడిపి వెనుకాల నుండి బలంగా గుద్ది పారిపోగా, తలకు, కాళ్ళకు, చేతికి బలమైన గాయాలు కాగా మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి 108లో తరలించగా చనిపోయినది. మృతురాలు పెద్ద కుమారుడు పల్లా విజయ్ ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి పోస్ట్ మార్టమ్ అనంతరం శవాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## దుస్తులను బహుకరించిన పూర్వ విద్యార్థి దేశగాని శ్రీనివాస్

### హర్షం వ్యక్తం చేసిన ఎంఈఓ రవి



**పెన్‌పహాడ్, సెప్టెంబర్ 10( నవభూమి)** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు 15 వేల రూపాయలు విలువ చేసే 30 ఏకరూప క్రీడా దుస్తులను పాఠశాల పూర్వ విద్యార్థి చీదేల గ్రామ వాసి అయినా దేశ గాని శ్రీనివాస్ అందించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మరియు స్థానిక ప్రధానోపాధ్యాయులు నకిరేకంటి రవి మాట్లాడుతూ పూర్వ విద్యార్థి అయిన శ్రీనివాస్ పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులు అందించడం సంతోషకరమన్నారు. తాము చదువుకున్న పాఠశాలకు సహాయం చేయడానికి పూర్వ విద్యార్థుల ముందుకు రావడం శుభ తరుణమని వారి సందర్భంగా తెలిపారు. తదుపరి పాఠశాల ఉపాధ్యాయులు దేశ గాని శ్రీనివాసుని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు కృష్ణ ప్రసాద్, పిడి రవికుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మొక్కలు పెంచి పర్యావరణాన్ని రక్షించాలి

### కమిషనర్ యూసుఫ్

**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 10:–** విరివిగా మొక్కలు నాటాలని పర్యావరణాన్ని పరిరక్షించాలనీ స్థానిక మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసఫ్ అన్నారు. పట్టణంలోని శివాజీనగర్, వాసవినగర్ లలో రోడ్ల వెంట మొక్కలు నాటిన అనంతరం ఆయన మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను కాపాడాలని ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, జవాన్ లున్నారు.



### ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ యువజన సమైక్య ఆధ్వర్యంలో

# మహా అన్నదానం











**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి. సెప్టెంబర్ 10** ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో మంగళవారం ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ యువజన సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ పంచమి రాత్రోత్సవాల్లో భాగంగా స్వామివారికి మహా అన్నదాన కార్యక్రమాన్ని కడవేరు వంశస్థుల వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి పోచంపల్లిఅర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యనారాయణ, కౌన్సిలర్లు భోగభానుమతి విష్ణు, దేవరాయకుమార్ హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు, అనంతరం మహామదాన కార్యక్రమాన్ని అన్నదాత కర్తలతో కలిసి వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కోడి బాలరాజ్. ఉపాధ్యక్షులు చిట్టి మల్ల ఐలయ్య. ప్రధాన కార్యదర్శి బడుగు లక్ష్మణ్. సహాయ కార్యదర్శి పొట్ట బత్తినిబాల నరసింహ. కోశాధికారి కడివేరు రమేష్. సహాయ కార్యదర్శి ఆడపు భాస్కర్, ప్రచార కార్యదర్శి, గౌరవ అధ్యక్షులు తుమ్మ అంబదాస్ , గౌరవ సభ్యులు రుద్ర శ్రీశైలం, సీత పాండు, భోగ విజయ్ కుమార్, సకినాల నాగయ్య, కురివి గోవర్ధన్, కడివేరు వెంకటేష్, కడివేరు చంద్రమౌళి, పరమేష్ , ప్రకాష్ ,లక్ష్మికాంత్ తదితరులు పాల్గొన్నారు

## గ్రామ పంచాయతీలలో అభివృద్ధి జరుగుతోంది

**భువనగిరి:–నవభూమి:** గ్రామ పంచాయతీలలో అభివృద్ధి కార్యక్రమాలు బాగా జరుగుతున్నాయని 16వ ఆర్థిక సంఘం సభ్యులు అజయ్ నారాయణ ఝా అన్నారు. మంగళవారం భువనగిరి మండలం అనంతారం గ్రామాన్ని 16వ ఆర్థిక సంఘం సభ్యులు అజయ్ నారాయణ ఝా, మనోజ్ పాండా, జాయింట్ సెక్రెటరీ కే.కే. మీశ్రా, జాయింట్ డైరెక్టర్ దావిందర్ చోడా, డిప్యూటీ డైరెక్టర్ అభిషేక్ నందన్, అసిస్టెంట్ డైరెక్టర్ భద్ భేష్ హాజారిక సందర్శించారు. గ్రామంలో ముందుగా పల్లె దావఖానా సందర్శించి గ్రామీణులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. గ్రామంలో నిర్వహిస్తున్న స్వచ్ఛదనం– పచ్చదనం, పారిశుధ్యం కార్యక్రమాలపై ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్ వారు తిలకించారు. జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్లో నిర్మించిన అదనపు తరగతులను పరిశీలించారు. పాఠశాల చిన్నారులతో ముచ్చటించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు స్వయం సహాయక సంఘాల మహిళా గ్రూపులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా సభ్యులు అజయ్ నారాయణ ఝా మాట్లాడుతూ.. ఇక్కడి గ్రామ పంచాయతీలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల అధ్యయనానికి ఇతర రాష్ట్రాల నుండి రావడం జరుగుతున్నదని, తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ఇతర రాష్ట్రాలకు మోడల్ గా నిలిచిందని అన్నారు. అధికారులు, సభ్యులు పాల్గొన్నారు.



## మహిళా లోకానికి పోరాట స్ఫూర్తినిచ్చిన ధీరవనిత ఐలమ్మ

ఎమ్మెల్యే బిఎల్ఆర్





**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 10:–** మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మంగలవారం మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ మిర్యాలగూడ పట్టణంలోని సాగర్ రోడ్డుపై హనుమాన్ పేట వద్ద చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం సాయుధ పోరాటం చేసి పేదలకు పంచిన వీరనారి చాకలి ఐలమ్మ జీవితం ఎంతోమందికి ఆదర్శమన్నారు. వారి స్ఫూర్తితో ప్రతీ మహిళా ఒక యోధురాలిలా ఈ సమాజంలో ఎదగాలని ఆయన అన్నారు. ఐలమ్మ కుల మత ప్రాంతీయ బేధాలు లేకుండా పేద ప్రజలకోసం నిత్యం పోరాడేవారు వారి మార్గంలోనే ప్రతిఒక్కరూ నడుచుకొని కుల, మత ప్రాంతీయ విబేధాలు లేకుండా పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పట్టణ రజక సంఘం మిర్యాలగూడ నాయకులు, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## మరమ్మతు పనులు మరింత జాప్యం..!

**నడిగూడెం, –నవభూమి:** రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పాలేరు జలాశయానికి పూర్తిస్థాయిలో వరద నీరు చేరుతున్న నేపథ్యంలో నాయకన్‌గూడెం వద్ద ఎడమ కాల్వ గేట్లను ఎత్తడంతో పాలేరు రిజర్వాయర్ నుంచి వెనుక జలాలు సాగర్ ఎడమ కాల్వలోకి ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. నాయకన్‌గూడెం హెడ్ రెగ్యులేటర్ నుంచి నాలుగు కిలోమీటర్ల మేరకు పాలేరు జలాలు సాగర్ కాల్వలో ప్రవహించి గండి పడిన చోటు నుంచి వాగులోకి ప్రవహిస్తున్నాయి. దీంతో ఎడమ కాల్వకు గండి పడిన చోట మరమ్మతు పనులు మరింత జాప్యం కానున్నాయి. ఆదివారం వరకు ఎడమ కాల్వలో చుక్క నీరు లేకుండా కాల్వకు గండి పడిన ప్రదేశం పూర్తిగా తేలింది. పాలేరు నుంచి వెనుక జలాలు వస్తుండటంతో గండి నుంచి నీటి ప్రవాహం కొనసాగుతోంది. మరో రెండు రోజులు వర్ష సూచనలుండటంతో కాల్వలో వరద నీరు ఇంకా పెరిగే అవకాశం ఉంది. దీంతో ఎడమ కాల్వ గండి పూడ్చివేత పనులు మరింత జఠిలం కానున్నాయి.

### బోధిధర్మ యోగ మట్టి వినాయకుడి

# ఘనంగా నిమజ్జనం

◆ నిమజ్జన ఊరేగింపులు పాల్గొన్న యోగ సభ్యులు

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి. సెప్టెంబర్ 10** భూదాన్ పోచంపల్లి బోధిధర్మ యోగ అండ్ హెల్త్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ త్రీ రాత్ర ఉత్సవాలలో భాగంగా నిమజ్జన ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని ప్రత్యేక రథంపై ప్రతిష్ట చేసి కోలాటా ల భజన వాయిద్యాల మధ్య స్వామి వారి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు సీత భాస్కర్ శిక్షకురాలు కొయ్యడ సంధ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఊరేగింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణం పరిరక్షణ అని అందరి బాధ్యత అని దానికి అనుగుణంగా మట్టి గణపతి పూజించి. ఎలాంటి డిజె సౌండ్ లేకుండా కోలాటాలతో ఈ కార్యక్రమాన్ని ఈకో ఫ్రెండ్లీగా నిర్వహించాలని దీని ప్రతి ఒక్కరూ పాటించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు చింతల రామకృష్ణ, విడం రామనాథం, ప్రధాన కార్యదర్శి చింతకింది కిరణ్, సహాయ కార్యదర్శి కేమ విష్ణుమూర్తి, సీతా కృష్ణ, కోశాధికారి కొండమడుగు మల్లేష్, సహకోశాధికారి కడవేరు చంద్రశేఖర్, కార్యనిర్వాహక కార్యదర్శి చిలువేరు బాల నరసింహ, ప్రచార కార్యదర్శి దోరణాల రత్నం కొయ్యడ లింగస్వామి , సభ్యులు సిరిమల్లె పరమేష్, వీడం విష్ణు, దోర్నాల బాలరాజు, గౌరవ సభ్యులు ఈ పూరి ముత్యాలు, సంఘం చంద్రయ్య, వనం వెంకటేష్,తోపాటు సభ్యులు కృష్ణ రాజు బాలాజీ, యాదగిరి, రామచంద్రం, స్కైలాబ్, విష్ణు, తదితరులు ఉన్నారు



### అప్పుల బాధతో ఆటో డ్రైవర్

# బలవన్మరణం

**భూదాన్‌పోచంపల్లి, –నవభూమి:** అప్పులబాధ తాళలేక ఆటో డ్రైవర్ బలవన్మరణం చెందిన ఘటన పట్టణ కేంద్రంలో సోమవారం చోటు చేసుకుంది. ఎస్సై భాస్కర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణ కేంద్రంలోని బీసీ కాలనీలో నివాసం ఉంటున్న రావుల నగేశ్ (34) ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ అప్పుల పాలయ్యాడు. సోమవారం ఉదయం ఇంటి నుంచి బయలుదేరి మధ్యాహ్నం సమయంలో మండల పరిధిలోని జలాల్‌పురం అటవీ ప్రాంతంలో భార్య ధనలక్ష్మికి వీడియో కాల్ చేసి చనిపోతున్నానని చెప్పి ఫోన్ పెట్టేశాడు. వెంటనే ఆమె సమీప బంధువులకు ఫోన్ చేసి సమాచారం అందించింది. రోడ్డుపై ఆటో నిలిపిన ప్రాంతంలో వెతకగా చెట్టుకు ఉరి వేసుకొని ఉన్నాడు. అప్పటికే మృతి చెందడంతో పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని శవ పరీక్షల నిమిత్తం మృతదేహాన్ని భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. కాగా ధనలక్ష్మి, నగేశ్‌లది ప్రేమ వివాహం. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. భార్యా పిల్లల రోదనలు చూపరులను కంటతడి పెట్టించింది. ద్విచక్ర వాహనం ఢీకొని మహిళ మృతి గోపమ్మ ద్విచక్ర వాహనం ఢీకొని మహిళ మృతి చెందిన ఘటన మండలంలోని మన్నెవారిపంపు గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... గ్రామానికి చెందిన గంగదేవి గోపమ్మ(62) భర్త నాలుగేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు.



కూలి పనులు చేసుకొని జీవనం సాగిస్తుంది. గోపమ్మ పని నిమిత్తం భువనగిరికి వెళ్లేందుకు బస్ కోసం రోడ్డు దాటుతుండగా తుర్కపల్లి నుంచి భువనగిరి వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనం వేగంగా ఢీకొట్టింది. దీంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి వెంటనే పట్టణంలోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. కాగా గోపమ్మకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు గ్రామీణ ఎస్సై సంతోష్ కుమార్ తెలిపారు.

# వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి

**భువనగిరి–నవభూమి:** మంగళవారం వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా జిల్లా కలెక్టరేటు సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగింది.వర్ధంతి కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె.గంగాధర్, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు పి.బెన్షా లోమ్ పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి యాదయ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ యశోద, జిల్లా పంచాయితీ అధికారి సునంద, జిల్లా ట్రెజరీ అధికారి సంపూర్ణ, ఎస్.సి. కార్పోరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు శ్యాంసుందర్, జిల్లా షెడ్యూలు కులాల అభివృద్ధి అధికారి జయపాల్ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్మోహన్ ప్రసాద్, జిల్లా ఉద్యోగుల జె.ఎ.సి. అధ్యక్షులు మందడి ఉపేందర్ రెడ్డి, రజక సంఘం సభ్యులు రత్నపురం పద్మ, జూపల్లి నగేష్, శివకుమార్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.సదరం సమస్యలను పరిష్కరించాలని వినతి యాదాద్రి భువనగిరి జిల్లా సదరం క్యాంపు లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మంగళవారం జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డికి వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ధరణీకోట నర్సింహ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సదరం నిరంతర ప్రక్రియ లో భాగంగా స్లాట్ బుకింగ్ చేసుకున్న వారికి చాలా మందికి సమాచారం (మెసేజ్) రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆయన అన్నారు. అలాగే కాలం వ్యవధి పూర్తయిన బాధితులకు సదరం సర్టిఫికెట్ కొరకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ నుండి సమాచారాన్ని ఇచ్చి, సర్టిఫికెట్ అందించాలని ఆయన కోరారు. పెండింగ్ లో ఉన్న గ్రీవెన్స్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు. డి. ఆర్. డి. ఓ కు వినతి పత్రం అందజేసిన వారిలో వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్కే షబ్బీర్ అలీ, జిల్లా నాయకులు జాగిల్లాపురం అయిలయ్య, మచ్చ ఉపేందర్, అనంతుల ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.క్రీడా సామగ్రి అందజేతఈరోజు జూనియర్ కాలేజీ ఆవరణలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు భువనగిరి ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి సంఘ ప్రధాన కార్యదర్శి శెట్టి బాలయ్య యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పదివేల రూపాయల విలువగల క్రీడా సామాగ్రిని అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ పిల్లలు శరీర దారుఢ్యాన్ని పెంపొందించుకున్నప్పుడే క్రీడల పట్ల ఆసక్తిని అభిరుచిని కనపర్చినప్పుడే ఆ విద్యార్థి ఉత్సాహంగా చదువులో కూడా రాణించగలరని చెప్పారు 10 గ్రాముల బరువు ఎక్కువైతే మొన్న జరిగిన ఫ్రాన్స్ ఒలంపిక్ క్రీడల్లో వినీష్ పొగాట్ పై అనర్హత వేటు వేశారు కాబట్టి ప్రతి విద్యార్థి తనకు ఉండవలసినటువంటి బరువు కన్నా ఎక్కువగా తిరగకుండా చూసుకోవడం అనేది ముఖ్యమైన విధుల్లో ఒకటి అన్నారు ఉపాధ్యక్షులు మంచిగంటి వెంకటేశం కోశాధికారి బజరంగ్ ప్రసాద్ ప్రసంగిస్తూ ఈ స్కూల్లోనే చదువుకొని మేము పెద్దవారమయ్యామని క్రీడల్లో కూడా రాణించామని మీరంతా గొప్పవాళ్ళు అయితే చూడాలని ఉందని అన్నారు క్రీడలలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ రవికుమార్ స్కూల్ అసిస్టెంట్ సోమిరెడ్డి మాధవరెడ్డి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఇష్టంతో చదివి ఏదైనా సాధించవచ్చు

### సబ్ కలెక్టర్ నారాయణ అమిత్







**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 10:–** ఇష్టంతో చదివితే జీవితంలో ఏదైనా సాధించవచ్చని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాలెంపాటీ అన్నారు. మంగళవారం మీనా మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఇండక్షన్ ప్రోగ్రాంలో భాగంగా మొదటి సంవత్సరం విద్యార్థినులకు గోల్స్ సెట్టింగ్ అండ్ అచీవ్మెంట్ అనే అంశంపై ఆయన మాట్లాడుతూ చదువుపై ధ్యానం పెట్టాలని సూచించారు. షీటీం ఆధ్వర్యంలో సైబర్ నేరాలు సోషల్ మీడియా ప్రభావం అనే అంశం మీద ప్రేరణ కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు మాట్లాడుతూ విద్యార్థినిలు ప్రస్తుత పరిస్థితులలో జరుగుతున్న అఘాయిత్యాలను ముందుగానే పసిగట్టి వాటిని వీలైనంత మేరకు పోలీస్ వ్యవస్థకి తెలియపరచాలన్నారు. డ్రగ్స్ మరియు గంజాయి వంటి మారకద్రవ్యాల పెను ప్రమాదం గురించి వివరించారు. షీటీం ఎల్లవేళలా మీకు సహాయ సహకారాలు అందిస్తుందన్నారు దానికిగాను 100 నంబర్కు గాని లేదా ప్రయాణం చేసేటప్పుడు టి సేఫ్ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని ఆపద సమయంలో సమాచారాన్ని తెలియపరచగలరు అన్నారు. అన్ని వ్యసనాలకు దూరంగా ఉండటం వల్ల సమాజంలో ఉన్నత స్థానం లభిస్తుందన్నారు. సమావేశంలో కళాశాల చైర్మన్ ఎండి.మహమూద్ అలీ, ఒన్, టూ టౌన్ సిఐలు కోట కరుణాకర్, పి.నాగార్జున, షీటీం ఏఎస్ఐ తబిత, డైరెక్టర్ షహలాబూతుల్ వైస్ ప్రిన్సిపల్ వాణి, భారతి, పూజ, కరుణాకర్, మహేష్ అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల వినాయకుడు

**చౌటుప్పల్ –నవభూమి:** స్వాములవారి లింగోటం బొడ్రాయి సమీపంలో పట్టభద్రులు ప్రతిష్ఠించిన వినాయకుడి విగ్రహం ఊరందర్నీ ఆకట్టుకుంటోంది. ఆ ఊళ్లోనే పొలాల దగ్గర్నుంచి బంక మట్టిని తెచ్చి నాలుగున్నర అడుగుల ఎత్తుతో పట్టభద్రులు సుందరమైన ఆకారంతో బొజ్జ గణపయ్య విగ్రహాన్ని రూపొందించారు. మండపాన్ని ఏర్పాటు చేసి ప్రతిష్ఠించి పూజలు నిర్వహిస్తున్నారు. ఆ ఊరికి చెందిన అజయ్, భాస్కర్ ఇంజినీరింగ్‌లో.. పల్లపు అజయ్, పల్చం దుర్గాప్రసాద్, బాలగోని ఆకాశ్, యాట కల్యాణ్‌బాబు డిగ్రీ పట్టాలందుకున్నారు. వీళ్లు బాల్య స్నేహితులు. వీరికి ఇంటర్ చదివే బాతరాజు సాయికుమార్ తోడయ్యాడు. పర్యావరణాన్ని కాపాడాలన్న స్పృహతో విద్యార్థులుగా ఉన్నప్పుడే 2014లో శివగణేశ్ యూత్ ప్రారంభించారు. విద్యాభ్యాసం కొనసాగిస్తూనే పదేళ్లుగా మట్టితో సొంతంగా ఎవర్నీ చందాలు అడగకుండా తమ కుటుంబీకుల సహకారంతో విగ్రహాన్ని తయారు చేస్తూ ఉత్సవాలను భక్తితో నిర్వహిస్తున్నారు.



## భారీ వర్షం.. విద్యుత్తు శాఖకు నష్టం





**సూర్యాపేట –నవభూమి:** భారీ వర్షాలు విద్యుత్తు శాఖను నష్టాల్లో ముంచేశాయి. విద్యుత్తు స్తంభాలు విరిగి పోవటంతో పాటు, నియంత్రికలు కాలిపోయాయి. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా విద్యుత్తుశాఖకు రూ.10.01 కోట్ల నష్టం జరిగింది. జిల్లా వ్యాప్తంగా 4461 స్తంభాలు నేలకూలగా.. 140 కిలోమీటర్ల మేర విద్యుత్తు స్తంభాలకు సంబంధించి తీగలు తెగిపోయాయి. 414 విద్యుత్తు నియంత్రికలు కాలిపోయినట్లు అధికారులు తెలిపారు. తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీ ఇటీవల జిల్లాలో పర్యటించారు. నష్టం జరిగిన ప్రాంతాల్లో పర్యటించి వివరాలు సేకరించారు. గత రెండు రోజులుగా విద్యుత్తు శాఖకు జరిగిన నష్టం విలువను అంచనా వేశారు. 4461 విద్యుత్తు స్తంభాల విలువ రూ.4.81 కోట్లు, తీగల విలువ రూ.0.71 లక్షలు, విద్యుత్తు నియంత్రికలకు రూ.4.49 కోట్లు అంచనా వేశారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం రూ.10.01 కోట్లు నష్టం జరిగినట్లు విద్యుత్తు అధికారులు ఆదివారం వివరాలు వెల్లడించారు కోదాడ పరిధిలో సహాయక చర్యలు చేపడుతున్న విద్యుత్తు సిబ్బంది సరఫరా నిలిచిపోకుండా చర్యలు భారీ వర్షాల కారణంగా విద్యుత్తు సమస్య తలెత్తకుండా సిబ్బంది సహాయక చర్యలు చేపడుతున్నారు. ఇటీవల ఎక్కడ స్తంభాలు విరిగిపడినా, నియంత్రికలు కాలిపోయినా ఇతర మార్గాల్లో సరఫరాను పునరుద్ధరిస్తున్నారు. నియంత్రికల స్థానంలో కొత్తవాటిని ఏర్పాటు చేసి సమస్య లేకుండా చూస్తున్నారు. గత నాలుగైదు రోజులుగా వర్షాన్ని సైతం లెక్క చేయకుండా సిబ్బంది సహాయక చర్యల్లో నిమగ్నమై ఉన్నారు. వర్షాల కారణంగా విద్యుత్తు శాఖకు జరిగిన నష్టం అంచనా విలువను ఉన్నతాధికారులకు నివేదించినట్లు ఎస్ఈ బి.ఫ్రాంక్లిన్ తెలిపారు.

## యాదాద్రి క్షేత్రంలో హరిహర ఆరాధనలు

**యాదగిరిగుట్ట, –నవభూమి:** యాదాద్రి క్షేత్రంలోని ప్రధానాలయంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి, అనుబంధ ఆలయంలో శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వరస్వామిని కొలుస్తూ, సోమవార ఆరాధనలను విశేషంగా కొనసాగించారు.మహాశివుడిని కొలుస్తూ మహన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. మహాముక మండపంలో స్పటిక రామలింగేశ్వరస్వామికి బిల్వపత్రాలతో ప్రత్యేక అర్చన చేపట్టారు. శైవాగమ ఆచారంగా ఆరాధన క్రతువులను కొనసాగించారు. పార్వతీ పరమేశ్వరుల కల్యాణ పర్వం నిర్వహించారు.వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయకమూర్తికి అభిషేకం చేపట్టారు. హోమం, జపం జరిపారు. తమ కుటుంబీకులతో ఈ క్షేత్రాన్ని సందర్శించి హరి, హరులను దర్శించుకున్నారు.సుప్రభాతంతో వేకువజామున మొదలైన నిత్యారాధనలకు రాత్రి వేళ జరిపిన శయనోత్సవంతో తెర పడింది. పూజారులు మూలవరులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ సుదర్శన హోమం, నిత్యకల్యాణం, స్వర్ణ పుష్పారాధన, అలంకార సేవోత్సవాలను ఆలయ ఆచారంగా కొనసాగించారు. సాయంత్రం శ్రీ లక్ష్మీనరసింహస్వామి అలంకార సేవోత్సవాన్ని వేద, మంత్రాల మధ్య నిర్వహించారు. రాత్రి వేళ స్వయంభువులకు ఆరాధన, సహస్రనామార్చన జరిపారు.

